GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

**విశాఖపట్నం**

# గీతం టెక్నాలజీ జట్టుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్

గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 9వ అంతర్ కళాశాలల వార్షిక క్రీడా పోటీలు శుక్రవారం తేది: 09-03-2018 న ముగిశాయి. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విశాఖ ప్రాంగణం) కు చెందిన జట్లు పూర్తి స్థాయి ఆధిక్యాన్ని కనబరిచి 105 పాయింట్లతో వరుసగా 6వ సారి ఓవరాల్ ఛాంపియిన్ షిప్ ను కైవశం చేసుకున్నాయి. అథ్లెటిక్స్ పోటీలలో 400 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు,1500 మీటర్ల పరుగు,3000 మీటర్ల పరుగులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆశ్వినీకుమార్ సింగ్ నాలుగు బంగారు పతకాలతో,లాంగ్ జంప్, 100 మీటర్లు పరుగులో రెండు కాంస్య పతకాలతో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సాధించాడు. మహిళలు విభాగంలో వి.పి.హర్షిత మూడు బంగారు పతకాలతో, రెండు కాంస్య పతకంతో మహిళల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. వివిధ క్రీడలలో ప్రతిభను కనబరిచిన గీతం విద్యార్థిని వి.పి.హర్షితకు శ్రీమతి కొరిపెల్ల అభిజిత స్మారక అత్యుత్తమ క్రీడాకారిణి అవార్డును, నగదు బహుమతి అందుకున్నారు.

గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు విజేతలకు బహుమతులను అందజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, డాక్టర్ ఎస్.కనకలక్ష్మి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు, సహాయ డైరక్టర్ శ్రీనివాస్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

**తేది: 9-3-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి